**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 10 ఆదివారం, ఏప్రిల్ 14, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..?: కేసీఆర్

రంగారెడ్డి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిడే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# ఇక 'హస్తం' ప్రచారం షురూ!

## రేపు నారాయణపేట సభతో సీఎం ప్రచారం మొదలు

## ప్రతి పార్లమెంటు పరిధిలో మూడు చోట్ల ప్రచారానికి వెళ్లే అవకాశం

## నేడు హైదరాబాద్‌కు కేసీ... లోక్‌సభ ఎన్నికల ప్రచార సరళిపై సమీక్ష

## ఈ నెల 20లోపు ముఖ్య కార్యకర్తల భేటీల ముగింపు



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ వడివడిగా సిద్ధమవుతోంది. ప్రధాన పార్టీలతో పోలిస్తే అభ్యర్థుల ఎంపికలో కొంత వెనుకబడినట్టు కనిపించినా ప్రచారంలో మాత్రం ముందంజలో ఉండేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో సన్నాహక భేటీలు నిర్వహిస్తోంది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకున్న రాష్ట్ర మంత్రులు, ఇతర ముఖ్య నేతల నేతృత్వంలో అసెంబ్లీ స్థాయి సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. ఈ సమావేశాలను ఈనెల 20లోపు ముగించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ సమావేశాల అనంతరం రాష్ట్ర, జాతీయ స్థాయి నేతల రాకతో ప్రచారాన్ని మరింత ఉధృతం చేయనుంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా లోక్‌సభ ఎన్నికల కోసం తన ప్రచార షెడ్యూల్‌ను రూపొందించుకుంటున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మూడు చోట్ల ప్రచారం నిర్వహించేలా ఆయన సభల షెడ్యూల్ తయారవుతోంది. తన సొంత నియోజకవర్గమైన మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలోని నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ప్రచారం ప్రారంభం కానుంది. ఇక్కడ సోమవారం నిర్వహించే సభకు రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు.

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచార సరళి ని సమీక్షించేందుకుగాను ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ ఆదివారం హైదరాబాద్‌కు వస్తున్నారు. ఆయన లోక్‌సభ నియోజకవర్గాల ఇన్‌చా ర్జులు, ముఖ్య నేతలతో సమావేశమై ఎన్నికల ప్రచార కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. దీంతో పాటు ఏఐసీసీ అగ్రనేతల ప్రచార షెడ్యూల్, సభల నిర్వహణ ఎక్కడన్న దానిపై కూడా టీపీసీసీ నేతలతో చర్చించనున్నారు.

### టార్గెట్ బీజేపీ

రాష్ట్రంలోని పలు లోక్‌సభ స్థానాల్లో బీజేపీ నేతలను ఆకర్షించే పనిలో కాంగ్రెస్ పార్టీ పడింది. ముఖ్యంగా బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదురవుతుందని భావిస్తోన్న నియోజకవర్గాల నుంచి కమలనాథులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం సంగారెడ్డి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి పులిమామిడి రాజు, మక్తల్ నేత జలంధర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వీరికి స్వయంగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే మరింత మంది అసెంబ్లీ స్థాయి బీజేపీ నేతలకు కాంగ్రెస్ గాలం వేయనుందని సమాచారం.



## కేటీఆర్ దురహంకారి: మంత్రి సీతక్క

### కేటీఆర్‌కు ఆడవాళ్లంటే గౌరవం లేదని విమర్శ

### తెలంగాణ ప్రజల త్యాగాల పునాదులపై వారికి పదవులు వచ్చాయని వ్యాఖ్య

### కేటీఆర్... నోరు జారకు, డబ్బులేనోళ్లు అనామకులా? అని నిలదీత

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దురహంకారి అని మంత్రి సీతక్క నిప్పులు చెరిగారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె శనివారం తాండూర్‌లో మీడియాతో మాట్లాడుతూ... ఆయనకు ఆడవాళ్లంటే గౌరవం లేదని విమర్శించారు. తెలంగాణ ప్రజల త్యాగాల పునాదులపై వారికి పదవులు వచ్చాయన్నారు. కేటీఆర్... నోరు జారకు, డబ్బులేనోళ్లు అనామకులా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీలాగా దోచుకున్న డబ్బు తమ వద్ద లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలో 100 రోజుల్లోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఎన్నికల కోడ్ తర్వాత మరిన్ని అభివృద్ధి చేపడతామన్నారు.

## నా అనుభవం అంత లేదు నీ వయసు...

# నువ్వా మాట్లాడేది?: చంద్రబాబు

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిర్వహించిన టీడీపీ ప్రజాగళం సభకు పార్టీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి ఎన్నికలు వన్ సైడ్ అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదలు బతికే పరిస్థితి లేదని, ఈ వర్గం ఆ వర్గం అని కాకుండా అన్ని వర్గాల్లో అసంతృప్తి నెలకొందని అన్నారు. ఈ అసంతృప్తి ఎన్నికల వేళ తుపానుగా మారి ఫ్యాన్ ను ముక్కలు ముక్కలు చేసి చెత్తకుండీలో వేయాలని పిలుపునిచ్చారు. "నేనొక విజన్ ఉన్న నాయకుడ్ని, 20 ఏళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఇప్పుడే ఆలోచించి ప్రణాళికలు తయారుచేసే వ్యక్తిని నేను. జగన్ నా వయసు గురించి మాట్లాడుతుంటాడు... అవును, నా అనుభవం అంత లేదు నీ వయసు. నేను అవసరమైతే రోజులో 20 గంటలు కూడా పనిచేయగలను... జగన్ ఏసీ బస్సు దిగుతున్నాడా, ఎప్పుడైనా ఒక గంట మీ కోసం పనిచేశాడా, ఎప్పుడైనా మిమ్మల్ని కలిశాడా? ప్రజావేదిక కూల్చినప్పుడే అతడి మెదడులో ఏదో తేడా ఉందని చెప్పాను. అతడు కక్ష తీర్చుకోవడానికి ముఖ్యమంత్రి అయ్యాడు. ఒక్క చాన్స్ అని అడిగాడా, లేదా... తండ్రి లేని బిడ్డను అని చెప్పాడా, లేదా... ముద్దులు పెట్టాడా, లేదా... బుగ్గలు నిమిరాడా, లేదా... తలమీద చెయ్యి పెట్టాడా, లేదా... ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడా, లేదా...? జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న ఈ ఐదేళ్లలో మీ జీవితాలు ఏమైనా మారాయా? 99 శాతం సమస్యలు పరిష్కారం చేశానని చెబుతున్నాడు. ఈ ముఖ్యమంత్రి ఫెయిల్... ముఖ్యమంత్రిగా పనికిరాని మొద్దబ్బాయ్! ఈ ముఖ్యమంత్రికి వచ్చే మార్కులు సున్నా. కేంద్రం మెడలు వచ్చి ప్రత్యేక హెూదా తెస్తానని ఎన్నికల ముందు చెప్పాడా, లేదా? ఉద్యోగాలు వచ్చాయా, పరిశ్రమలు తెచ్చాడా... అమరావతిని కూడా సర్వనాశనం చేశాడు. మళ్లీ జాబు రావాలంటే బాబు రావాలి. తిక్కలోడు మూడు ముక్కలాట ఆడడంతో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. ఇక్కడికి కారులో వస్తుంటే రోడ్డుపై ఉయ్యాల ఊగినట్టుంది. ఈ రోడ్లపై గుంతలకు తట్ట మట్టి వేయలేనివాడు మూడు రాజధానులు కడతాడంట. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చాడు... చేశాడా? ఇదీ ఆయన విశ్వసనీయత. ఇవాళ



గుంటూరులో మీటింగ్ పెట్టాడు... అట్టర్ ఫ్లాప్. రూ.20 కోట్లు ఖర్చు పెట్టాడు. బిర్యానీ, క్వార్టర్ మందు ఇచ్చారు... బాగా తిని మీటింగ్ కు డుమ్మా కొట్టారు. మా మీటింగులకు ప్రజలే స్వచ్ఛందంగా వస్తున్నారు. నేను, పవన్ కల్యాణ్ గోదావరి జిల్లాలకు వెళితే ప్రజలు తండోపతండాలుగా వచ్చారు.

దేశంలో ఐటీ ఉండాలని చెప్పిన మొట్టమొదటి నాయకుడ్ని నేనే. చెప్పి వదిలేయలేదు... కాలేజీలు పెట్టి, కంపెనీలు తీసుకువచ్చి, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ. నేను హైదరాబాదులో హైటెక్ సిటీ ప్రారంభించాను. అప్పట్లో జూబ్లీహిల్స్ కు మూడ్నాలుగు కిలోమీటర్ల దూరంలో ఎకరా లక్ష రూపాయలు. హైటెక్ సిటీతో కంపెనీలు వచ్చాయి, ఉద్యోగాలు వచ్చాయి... అప్పుడు ఎకరా లక్ష రూపాయలు ఉన్న భూమి ఇప్పుడు ఎకరా రూ.100 కోట్లు. అదీ... సంపద సృష్టించే విధానం. కానీ అమరావతి ప్రాంతంలో 2019లో ఉన్న భూమి విలువ ఎంత, ఇప్పుడు విలువ ఎంత? ఇప్పుడు విలువ తగ్గిపోయిందా, లేదా? కొనేవాడు ఉన్నాడా? అభివృద్ధి జరిగితేనే భూమి విలువ పెరుగుతుంది. ప్రజలకు ఒక నమ్మకం ఉంటే భూములు కొంటారు, అమ్ముతారు. ఈ ప్రభుత్వం వల్ల ఎవరికీ ఉపయోగం లేదని తేలిపోయింది. జగన్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.



## సీఎం జగన్ పై రాళ్ల దాడి...

# ఎడమ కంటి వద్ద గాయం

### విజయవాడలో సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర

### సింగ్ నగర్ వద్ద రాయి విసిరిన ఆగంతుకుడు

### కంటి పైభాగాన బలంగా తాకిన రాయి.. వెంటనే చికిత్స చేసిన వైద్య సిబ్బంది

ఏపీ సీఎం జగన్ పై విజయవాడలో దాడి జరిగింది. సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర సాగిస్తుండగా, సింగ్ నగర్ వద్ద ఆగంతుకులు రాళ్లు విసిరాడు. సమీపంలో ఉన్న స్కూలు భవనం పై నుంచి దూసుకొచ్చిన ఒక రాయి సీఎం జగన్ ఎడమ కంటి పైభాగాన బలంగా తాకింది. వెంటనే స్పందించిన వ్యక్తిగత వైద్య సిబ్బంది సీఎం జగన్ చికిత్స చేశారు. ఆ తర్వాత నొప్పితో బాధపడుతూనే ఆయన మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగించారు. కాగా, క్యాట్ బాల్ నుంచి విడిచిన రాయి వేగంగా దూసుకొచ్చినట్టు భావిస్తున్నారు. పోలీసులు స్కూలు భవనం పరిసరాల సీసీటీవీ ఫుటేజిని పరిశీలిస్తున్నారు. సీఎం జగన్ పర్యటిస్తున్న సమయంలో ఆ రోడ్డులో పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన సమయంలోనే దాడి జరిగిందని భావిస్తున్నారు. సీఎం జగన్ పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లికి కూడా ఎడమ కంటి వద్ద గాయమైనట్టు తెలుస్తోంది.

# వాటర్ కన్జర్వేషన్ స్టేట్ లెవెల్ అవార్డు అందుకున్న గాంధీజీ హై స్కూల్

జనసముద్రం న్యూస్ నాంపల్లి ఏప్రిల్ 14నల్లగొండ జిల్లా నాంపల్లిలోని స్థానిక గాంధీజీ హై స్కూల్ జలమండలి సూచనల మేరకు జల సంరక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలు పిలుపుమేరకు గాంధీజీ హై స్కూల్ అపూర్వ స్పందనతో స్పందించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జల సంరక్షణ పై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన చిత్రలేఖన పోటీలో నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. జల సంరక్షణ పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మార్చి 22న సామూహికంగా జల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అందుకుగాను జలమండలి మమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండేషన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞానం ప్రతిష్ట సంస్థల సమన్వయంతో జల ప్రతిజ్ఞను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. అందులో పాల్గొన్నందుకు మార్గదర్శకంగా జల సంరక్షణ కోసం వివిధ కార్యక్రమాలలో భాగస్వాములైన శాంతినికేతన్ హై స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తూ వాటర్ కన్జర్వేషన్ 2024 అవార్డును గాంధీ సంస్థల వైస్ చైర్మన్ మమత ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ టి సురేందర్ లు, నాంపల్లి గాంధీజీ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ వందనాథం సురేష్ లకు అవార్డు ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్య అతిథులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సహకారంతో జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఇంటిలో కనీసం మూడు మొక్కలు ఒక ఇంకుడు గుంతను




తప్పక నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలి అన్నారు. భూగర్భ జలాల పెంపు కోసం కృషి చేస్తేనే భవిష్యత్ తరాలకు నీటిని అందివ్వటం సాధ్యపడుతుందన్నారు. నేటికీ కొరత ఏర్పడకుండా ఉండాలంటే నీటి వృధా అని ప్రతి ఒక్కరూ అరికట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం కోసం సాంకేతిక సలహాలు సూచనల కోసం జలమండలి భూగర్భజల విభాగం సహాయ సంచాలకులు జాల సత్యనారాయణ ను 998 998 5102 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చు. లేదా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ యానాల రాధిక సేవ్, ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీఈఓ చైతన్య రెడ్డి పి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పేద వృద్ధురాలు అంతక్రియలకు చేయూతనిచ్చిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులు

### మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన వృద్ధిరాలు లలిత కుటుంబ సభ్యులు..

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 13: ప్రతినిధి మల్కాజిగిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని డివి టౌన్ షిప్ లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న 60 సంవత్సరాల వృద్ధురాలు లలిత శుక్రవారం అర్ధరాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వృద్ధురాలి లలిత అంతక్రియలకు ఆర్థిక పరిస్థితుల వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మానవసేవే మాధవసేవ ప్రతినిధి కుమ్మరి రాజు దృష్టికి తీసుకురావడంతో, సదరు విషయాన్ని కుమ్మరి రాజు గ్రూప్ సభ్యులకు శనివారం ఉదయం తెలియజేయడంతో, 22 మంది గ్రూప్ సభ్యుల సహకారంతో, మృదురాలు లలిత అంత్యక్రియలకు 18 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన కుమారుడికి మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ యాదవ్ లు శనివారం అందజేయడం జరిగింది. అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులందరికీ వృద్ధిరాలు లలిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు



# మురికి నీళ్ల స్నానం చెత్త చెదారం తో నిండిన సంపు



జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ బీ14డి ఎన్ టీ హాస్టల్ వాటర్ సంపు నీళ్లను పాలిస్టర్ బట్టతో వడ పట్టుకొని స్నానాలు చేస్తున్న విద్యార్థులు దేవరకొండ బస్టాండు సమీపంలో ఉన్నటువంటి ఎస్టీ హాస్టల్ బాయ్స్ విద్యార్థులు రోజువారి స్నానాలు చేయాలంటే వాటర్ ఎంతో అవసరం ఆ యొక్క వాటర్ సంపులో స్టోరేజ్ చేస్తూ ఉన్న నీళ్లు చాలా మురికిగా చెత్త చెదారం తో నిండిపోయి ఉన్నది. విద్యార్థులు ఆ మురికినీరుతో స్నానం చేయలేక ఒక పాలిస్టర్ బట్టతో బకెట్ పై పెట్టుకొని వాటర్ ను వడపోసుకొని స్నానాలు చేస్తున్నారు అంతేకాకుండా ఆ వాటర్ ట్యాంక్ సంపులో నుండి నిండిపోయిన వాటర్ గేటు ముందు నుంచి పారుకుంటూ పోయి బురదకరంగా నడవరాకుండా ఉన్నది విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉన్నది బాత్రూంలో శుభ్రంగా లేకపోవడంతో ఆరు బయటనే విద్యార్థులు స్నానాలు చేస్తున్నారు .ఈ హాస్టల్లో నిర్వహిస్తున్నటువంటి వార్డెన్ కత్తుల పరంజ్యోతి పట్టించుకోకుండా బాత్రూంములు శుభ్రం చేయించకుండా పేరుకుపోయిన నీటిలో బ్లీచింగ్ వేయించకుండానిర్లక్ష్యం వహిస్తున్నారు .కనుక అతని పై అధికారులు స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని టి ఎమ్ హెచ్ డి



తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు

# లయన్ మిత్ర దేవరకొండ సభ్యుడు సతీష్ చంద్ర నిత్యావసర సరుకుల పంపిణీ

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్ :14 లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర మెంబర్ లయన్ పగిడిమర్రి సతీష్ చంద్ర తన 31వ జన్మదిన వేడుక .ఒక బీద కుటుంబ అక్కా, చెల్లమ్మలను ఒక అన్నగా వారిని ఆదుకొని బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి వారి మధ్యన తన పుట్టినరోజు వేడుకను జరుపుకోవడం నిజంగా అపురూపమైన దృశ్యం అని లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర అధ్యక్షులు అంకం చంద్రమౌళి, కార్యదర్శి లయన్ కూరెళ్ల కృష్ణా చారి, కోశాధికారి మాకం మహేష్ కొనియాడినారు. పుట్టినరోజు జరుపుకున్న లయన్ పగిడిమర్రి సతీష్ చంద్ర మాట్లాడుతూ నాకు నా బీద చెల్లమ్మలకు సహాయం చేసే అవకాశం మరియు వారి మధ్య పుట్టినరోజు వేడుక జరుపుకొనే అవకాశం కల్పించిన మా లయన్స్ క్లబ్ అఫ్ మిత్ర కార్యవర్గంనకు కృతజ్ఞతలు తెలిపారు. సహాయం పొందిన చెల్లమ్మలు మాట్లాడుతూ రోజు మా కష్టాలను చూసి మాకు సహాయం అందించిన చంద్రమౌళి మామకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, మునిని వీరయ్య, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వనం బుచ్చయ్య తదితరులు పాలుగోన్నారు.





# శ్రీ వెంకటేశ్వర స్వామి, దేవులసాథ్ బాపూజీ, ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:14 కొండమల్లేపల్లిమండలంలోని చింత చెట్టు తండాలో నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి,దేవులసాథ్ బాపూజీ మరియు ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ . ఆనంతరం ఎమ్మెల్యే ని ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి గారు, పి ఎ సి ఎస్ చైర్మన్ జాల నరసింహా రెడ్డి ,డా. దూదిపాల వేణుధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి , దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ,మాజీ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్ ,దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ ఎంపిటిసి లాలు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్ , ఎంపిటిసి రామావత్ జగన్నాయక్, మాజీ సర్పంచ్ భీమ్ సింగ్ పాల్గొన్నారు.





# ఘణంగా మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ అక్బర్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో మండల కోఅప్షన్ సభ్యులు ఎండీ అక్బర్ జన్మదినోత్సవం సందర్బంగా కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు,యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్,బీబీనగర్ జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అద్యక్షులు మల్లగారి శ్రీనివాస్ శాలువాతో సన్మానించి,కేకు కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ ఎండీ దస్తగిరి,నాయకులు కాసుల సత్యనారాయణ,నారగోని మహేష్,మంగ అశోక్,బండ్ల ప్రసాద్,నాంపల్లి ముత్యాలు, దేవరుప్పుల రాధాకృష్ణ, నరహరి,గుదే శ్రీశైలం,కాసుల రఘునందన్ గౌడ్,ఎండీ. మోయిన్, ఎలుగల నరేందర్, తుమ్మల నరసింహా రెడ్డి,ఉండేంటి శ్రీధర్,పాముకుంట్ల రామాంజ నేయులు, హాజిభాయ్,ఎండీ .మస్తాన్, కాసుల అజయ్, సంజు ,ప్రశాంత్, కిషోర్,పవన్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఆర్ కె డైరీ పార్లర్ నీ ప్రారంభించిన వొడతల ప్రణవ్

జన సముద్రం న్యూస్ రిపోర్టర్ హుజూరాబాద్ ఏప్రిల్ 13:హుజరాబాద్ పట్టణంలో ఎస్ ఆర్ కె మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన ఎస్ ఆర్ కే డైరీ వ్యవస్థాపకులు బండారు మారుతి , కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన పాలు పల పదార్థాలు అందించాలనే ఉద్దేశంతోనే ఎస్ ఆర్ కే డైరీ ని స్థాపించినట్టు రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఆర్ కె మిల్క్ పార్లర్ ప్రారంభిస్తామని వారు తెలిపారు. పాడే రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతోటే గ్రామీణ ప్రాంతంలో డైరీ ప్రారంభించి అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్న ఎస్ఆర్కె డైరీ వారికి వొడితల ప్రణవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# నిరుపేదలకు అండ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి ఏప్రిల్ 13 జన సముద్రం న్యూస్ నీరుపేదల అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ ఎల్కతుర్తి: మండలం పలు కారణాలతో మరణించినటువంటి కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబలకు ఆర్థిక సహాయం చేస్తూ, కుటుంబాలకు బియ్యం పంపిణీ చేస్తూఅండగా నిలుస్తున్నారు. ఇటీవల మండలంలోని జగనాధపూర్ లో ఆరేపల్లి కుమారస్వామి, ఆరేపల్లి ఐలమ్మ, దామెర గ్రామాల్లో కడారి రమేష్ మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి చిత్రపటాలకు పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించి వారికి50 కిలోల బియ్యం , ఆర్థిక సహాయం శనివారం అందజేశారుసందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ మండలంలోని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎటువంటి కష్టం వచ్చిన నన్ను నేరుగా చరవాణిలో సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఆరెపల్లి సమ్మయ్య. పెండ్యాల భాస్కర్, ఆరె పల్లిరాములు, ఆరెపల్లి సమ్మయ్య, చిర సురేందర్, పెండ్యాల దేవదానం,మేడుదుల రాములు, మాటూరి శీను, పపంజాల అభిలాష్ ఆరెపల్లి ప్రశాంత్ , మేదుదుల రవి, కడారి బక్రీద్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు వినోద్ అల్లకొండ మహేష్ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# 19న నామినేషన్ కి వేలాదిగా తరలిరావాలి:ఎండి జహంగీర్

### (భువనగిరి సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ఇంటింటి ప్రచారం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 19 జరగబోయే నామినేషన్ కు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం వ్యాప్తంగా అనేక సమస్యలు తిష్టవేశాయని గత అధికారంలో ఉన్న కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని మరిచిపోయి కుర్చీని కాపాడుకునే పనిలో పద్దారని నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు మరిచి పరిపాలన సాగించాలని వారు అన్నారు.ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సూచికగా కావాలని నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వారు అన్నారు.భువనగిరి జిల్లా కేంద్రంలో నేటికీ పరిష్కారం గాని అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ప్రజా ఉద్యమాలు జరిగిన అధికార ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి లేదని జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అరకోర వసతులతో సరైన వైద్యం అందించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు సమస్యల పరిష్కారం కోసం సిపిఎంకు ఓటేసి గెలిపించాలని, 19న జరిగే నామినేషన్ కు ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,శాఖ కార్యదర్శి దండు గిరి,సీనియర్ నాయకులు దండు యాదగిరి,నాయకులు దండు పద్మారావు, ఆడెపు గిరి,మాయ రాణి,దండు స్వరూప,దండు ధనలక్ష్మి,నాగరాణి, స్వాతి,బట్టు లక్ష్మి,బట్టుపల్లి నవీన్ కుమార్,ఎనబోయిన లింగం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి:బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆదేశానుసారం బీబీనగర్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని గెలిపించాలని కోరడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలుగాని హామీలు ఇచ్చి విఫలమైందని.కావున ప్రజలంతా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే అమలు అవుతాయని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి లక్ష్మి నారాయణ,దేవరకొండ శ్రీనివాస్,రాంపల్లి జంగయ్య,మిట్టు, పొట్ట సున్నం రాజు,పొట్ట వెంకటేష్, బోయిన కృష్ణ,రాంపల్లీ కుమార్, పొట్ట నరసింగరావు,బానుక నట్టేశ్, ఉర్పల్లి నాని, పెద్దిడి ప్రసాద్, కట్ట నరేష్, తుర్పటి నరసింహ,సద్దాం,రాము,తిక్క నరేష్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈద్ మిలాబ్ (దావత్) లో పాల్గొన్న బాలునాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:14పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకుని శుక్రవారం నాడు దేవరకొండ ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాబ్ (దావత్) కార్యక్రమంలో శాసన సభ్యులు నేనవత్ బాలునాయక్ పాల్గొని తేనేటి విందు స్వీకరించారు.వారి వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ముఫ్తీ జావిద్ హుస్సేన్, సీపీఐ నేత పల్లా నర్సింహారెడ్డి, జలా నర్సింహారెడ్డి, డాక్టర్ వేణుధర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ రహత్ అలీ, ఎంపీపీ జాన్ యాదవ్, యండి సిరాజ్ ఖాన్, వడిత్య దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, మహ్మద్ ఇలియాస్ పటేల్ , యమ్ ఏ ఖదీర్, సయ్యద్ అజీజ్, మహ్మద్ సలీం, సయ్యద్ దస్తగీర్, మహ్మద్ షకీల్, మహ్మద్ ఖాజా, ఎస్ కె బురాన్,మహ్మద్ ముజీబ్,సయ్యద్ మొయిన్,మమ్మద్ ఖైసార్ ఇక్రమ్,ఇల్యాస్ బాబా పాల్గొన్నారు.





## మాజీ ఎంపీపీ తిరుమల ప్రగడ అనురాధను పరామర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 13 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో పితృ వియోగంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ను ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఆమె తండ్రిగారైన రాపోలు నరసయ్య చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.తండ్రి మరణంతో శోక సముద్రంలో తేలిన అనురాధ ను, వారి కుటుంబ సభ్యులను శనివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఉన్న ఆమె వ్యవసాయ క్షేత్రానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నగరి గారి ప్రీతం అనురాధ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన రాపోలు నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుతూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పెండెం రామ్మూర్తి, పోలేపాక రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న (బి ఎన్) పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పేట్ల శంకర్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము జోహార్, తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన అజయ్, కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఛలో చేవెళ్ల బహిరంగ సభకు భారీగా తరలిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో చేవెళ్ల లో జరిగే భారీ బహిరంగ సభ కు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, నార్నె శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ,ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, రోజాదేవి రంగరావు, సింధు ఆదర్శ్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ సాయి బాబా ,బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి భారీ ర్యాలీతో బయలుదేరిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏప్రిల్ 13 జనసముద్రం న్యూస్ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని , బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నీ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి ,సమిష్టి కృషి తో పని చేద్దాం అని , అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మాదిగలంతా బిజెపికి ఓటేయాలి

జన సముద్రం దినపత్రిక, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 13, మంచిర్యాల జిల్లా తాండూర్ మండల ఇంచార్జ్ జిలకర శంకర్ తాండూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హక్కుల సాధనకై మాదిగలంతా బిజెపికి ఓటు వేయాలని వారన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రోజున అనగా తేదీ 15/04/24 న మందకృష్ణ పర్యటన ఉంటుందని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, అనుబంధ సంఘాల నాయకులు,ప్రజలతో విస్తృతస్థాయి సమావేశం కాలేజీ రోడ్లోని పద్మావతి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామన్నారు. మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో మాదిగలకు మొండి చేయి చూపించిందన్నారు. కెసిఆర్ ను కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. మాలలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కుటుంబ పాలనను ప్రోత్సహిస్తుందన్నారు. గడ్డం వినోద్, వివేక్, వంశి ఒకే కుటుంబం కాదా అని అన్నారు. బిజెపి అభ్యర్థిగా గోమాసా శ్రీనివాస్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నిల్చారని నేతకాని కులస్తులు , మాదిగలు, బీసీ ప్రజలు మైనార్టీలు అందరూ కలిసి బిజెపికి ఓటు వేయాలని కోరారు. మందకృష్ణ అధ్యక్షతన మంచిర్యాలలో జరిగే మీటింగ్ కు ప్రజలందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆయిల్ల గణేష్, మండల అధ్యక్షుడు సునాని తరంగి, ఉపాధ్యక్షులు సుభాకర్, బెల్లంపల్లి కన్వీనర్ కృష్ణ, ప్రచార కార్యదర్శి ఆయిళ్ల రాజకుమార్ , నాయకులు గుండేటి కమలాకర్, ప్రభాకర్, ప్రకాష్, తోటపల్లి ఎల్లయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 13 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించబడి మొదటిసారి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన నగరి గారి ప్రీతంకు తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్ ఆధ్వర్యంలో యువజన నాయకులు, సీనియర్ నాయకులు అభిమానులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీని నమ్ముకొని నిబద్ధతతో పనిచేసిన నాకు నా సేవలను గుర్తించి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ లో ఉన్న ప్రధాన సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ప్రత్యేక కార్యచరణ రూపొందించి దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పెండెం రామ్మూర్తి,పోలేపాక రామచంద్రు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల మహిళా కమిటీ అధ్యక్షులు పులి సత్తమ్మ,యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము జోహార్, తుంగతుర్తి టౌన్ ప్రెసిడెంట్ ఉప్పుల రాంబాబు, మిట్ట గడుపుల అనుక్, కొండరాజు కలకొట్ల మల్లేష్,బైరు చిరంజీవి, పెద్ద బోయిన గుండగాని సుధాకర్,కాంగ్రెస్ నాయకులు కొండరాజు, మాచర్ల అనిల్, పులపాక అంజయ్య సుదర్శన్ మహేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న జెడ్పీ ఛైర్మెన్,బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర సహిత శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి క్యామ మల్లేష్,స్థానిక జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి,స్థానిక వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్,మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శ్రీ రావుల శేఖర్ రెడ్డి,స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ సామ రవీందర్ మరియు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## డా బి. ఆర్ అంబేద్కర్ 134 వ జయంతోత్సావాన్ని విజయవంతం చేయండి



ఎల్కతుర్తి ఏప్రిల్ 13 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉదయం: 8:00గం, డాఃఎ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు పుష్పలతో 134వ జయంతోత్సావము ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ కమిటి ఆద్వర్యము లో ప్రతి గ్రామా కాంగ్రెస్ కమిటి నాయకులు కార్యకర్తలు పుష్పలు పూలమాలలతో పాల్గొని జయాతోత్సా వాన్ని విజయవంతము చేయగలరని కోరు కుంటున్నాను. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉదయం 8-30 గౌరవ, మన శ్రీ. పోన్నం ప్రభాకరన్న దిక్షు సంఘీభవంగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యము లో, 10,సం కాలం లో కేంద్రంలో ఉన్న బిజెపిపార్టీ ప్రజ వ్యతిరేక పాలనకు ఖండిస్తూ నిరసన దిక్ష కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనగలరుమీ శ్రేయోబిలాషి. ఎల్కతుర్తి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజి అధ్యక్షులు సుక్కినే సంతాజి టిపిసిసి సభ్యులుబొమ్మనపెల్లి అశోక్ రెడ్డి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు (బోల్లి పోగు) డా: రమేష్ బాబు శనిగరపు. వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ %ఽ% సెల్ ప్రధాన కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు



## వరి ధాన్యం క్వింటాకు 500 బోనస్ వెంటనే ప్రకటించాలని డిమాండ్

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 13 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బండ రామారం గ్రామంలో ఇటీవల వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేసిన కేంద్రాలకు వెళ్లి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ....రైతులకు ప్రతి క్వింటా కు 500రూ, బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మార్కెట్లలో ధాన్యం అమ్ముకున్న రైతులకు కూడా ఈ బోనస్ వర్తింప చేయాలని ఆయన తెలిపారు గుడ్ల కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా రైతులను ఇబ్బందులకు కలగజేయకుండా కేంద్రాలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.... గ్రామ శాఖ అధ్యక్షులు వీరబోయిన రమేష్ మాజీ సర్పంచులు గడ్డం ఉప్పలయ్య ఆకార సైదులు బిఆర్ఎస్ నాయకులు పులుసు ఉప్పలయ్య సోమ నరసయ్య దేవేంద్ర బక్కయ్య నరేష్ ఉప్పలయ్య వీరసోములు పాల్గొన్నారు





## 10వ వార్డు లో జరిగిన సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 13, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్.

నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష సారధ్యంలో 10వ వార్డు లో ఇంటింటికి జూలకంటి ప్రచారం లో భాగంగా టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించటం జరిగింది. వార్డు ప్రజలు వీరికి సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాష , 10వ వార్డు అధ్యక్షురాలు మంగమ్మ , అనుమోలు నాని, ఆరె వెంకటేశ్వర్లు , 10వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర , టీడీపీ కార్యకర్తలు మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఎన్నికలవేళ బహిరంగంగా బెల్ట్ షాపులో అమ్మకాలు

**నామమాత్రమే ఎన్నికల కోడ్**

**అర్ధరాత్రి వేళల్లో సైతం మద్యం అమ్మటం కోస మెరుపు**

**పట్టించుకోని అధికారులు**

**అక్రమంగా అధిక ధరలకు విక్రయాలు**

**ఐటీసీ ఈస్టిగేట్ ఎదురుగా కార్మికులే లక్ష్యంగా బెల్ట్ షాప్ దందా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక, ఏప్రిల్ 13 (జనసముద్రం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో సారపాక ఐటిసి కర్మ గారు నిత్యం లోడ్ లారీలు ట్రాక్టర్లతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం ఐటీసీ కార్మికుల లక్ష్యంగా బెల్ట్ షాపుల దందా సారపాక ఈస్ట్ గేట్ ఎదురుగా బెల్ట్ షాపు అత్యధిక ధరలకు విక్రయిస్తూ కార్మికుల కష్టాన్ని దోచుకుంటూ డ్యూటీ నుంచి బయటకు రాంగానే ఎదురుగానే బెల్ట్ షాపు ఆహ్వానం పలుకుతుంది వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్లన్నీ ఈ బెల్ట్ షాప్ లో దర్శనమిస్తాయి ప్రతి కోటర్ పైన 50 నుంచి 60 రూపాయలు అధిక ధరలకు విక్రయిస్తూ ఐటీసీ కార్మికుల జేబులకు చిల్లులు పెడుతూ వారి కుటుంబాల వినాశనానికి కారణం అవుతున్న బెల్ట్ షాపును తక్షణమే తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు నిత్యం రద్దీగా ఉండే ఈస్ట్ గెట్ ప్రాంతం గతంలో ఎందరో మద్యం మత్తులో యాక్సిడెంట్ కారణంగా మృత్యువాత పడ్డారు కుటుంబ భారాన్ని మోసే వ్యక్తి కోల్పోయిన ఎవరు ఏమైపోతే నాకేంటి నా వ్యాపారం బాగా నడిస్తే చాలు అనుకుంటూ పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటలు మద్యం విక్ర యాలు కొనసాగి స్తున్నాడు పబ్లిక్ గా కూల్ డ్రింక్స్ అమ్ముతు న్నట్లు టేబుల్ మీద అన్ని బ్రాండ్స్ కని పించే విధంగా పెట్టి ఎలక్షన్ కోడ్ లెక్కచేయకుండా మద్యం విక్రయం సాగిస్తున్నాడు తమ ఇంటి మగవారు తాగి ఏ సమయంలో ఇంటికి వస్తారు వచ్చి ఏం చేస్తారో దిక్కుతోచని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమనుకుంటూ జీవనం కొనసాగిస్తున్నమని మహిళలు వాపో తు న్నారు ఈ విషయంపై బెల్ట్ షాప్ యజమాని అని ప్రశ్నించగా మీకు చేతనేంది చేసుకోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు ఇకనైనా ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి ఈ బెల్ట్ షాపును తొలగించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు..





## ఆర్.ఎం.పి డాక్టర్ ని పరామర్శించిన యువనేత వెంకన్న బాబు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) రాళ్లకుంట, ఏప్రిల్ 13 : ద్వారకాతిరుమల మండలం రాళ్లకుంట గ్రామంలో ఆర్.ఎం.పీ డాక్టర్ నంద్యాల సత్యనారాయణ అనారోగ్యంగాఉండడంతో వారిని స్థానిక పార్టీశ్రేణులతో కలిసిప ా రామర్శించిన ద్వారకతిరుమల మండలం వైసిపి యువనేత బొండాడ వెంకన్నబాబు , ఈకార్యక్రమంలో. ద్వారకాతిరుమల సోసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముచ్చే కేశవరావు, సచివాలయాలు కన్వీనర్ సత్యనారాయణ ,గంటా నాగేశ్వర రావు,పోతురాజు ,శ్యాము మరియు స్థానిక నాయకులు.ఉన్నారు

# గుడివాడ వైఎస్ఆర్సిపి కు బిగ్ షాక్ - టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి సీనియర్ నాయకుడు షేక్ మౌలాలి

**టిడిపి కంచుకోటలైన లింగవరంతో మొదలై-మొన్న జొన్నపాడు,నిన్న వడ్లమన్నాడు,నేడు గుడివాడ - ప్రాంతాలు మారిన ప్రవాహంలో టిడిపిలో చేరుతున్నారు**

**వెనిగండ్ల రాము పాయింట్స్**





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.ఏప్రిల్.13.

11వ వార్డు ఎన్నికల ప్రచారంలో మౌలాలికు పార్టీ కండువాలు కప్పి టిడిపిలో ఆహ్వానించిన రాము. ప్రజలకు మంచి చేయడం కోసం మౌలాలి లాంటి నిబద్ధత గల వ్యక్తులను టిడిపిలోకి వస్తే ఆహ్వానిస్తాం.ఎన్నికలలోపు వైసీపీ ఖాళీ అవుతుంది, ఎన్నికల తర్వాత కనిపించదు.నాని అనే వ్యక్తి పచ్చి మోసగాడు అవసరం తీరిన తర్వాత వదిలేయడంతో నానిను మించిన వారు లేరు.నాని చెప్పే మాటలు, ఆయన మిత్రుడు శశి ఆచరిస్తారు. వారి డ్రామాలు తెలిసి ప్రశ్నిస్తే , వారు చేసిన మోసాన్ని ఒకరిపై ఒకరు మోపుకుంటారు. వారిద్దరు చేస్తున్న నీచ రాజకీయాలు తెలిసి వారి పార్టీ నాయకులకే కాక, ప్రజల మబ్బులు కూడా ఎప్పుడో విడిపోయాయి. అబద్ధాలు చెప్పడంలో సీఎం జగన్ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంటే, కొడాలి నాని రెండో స్థానంలో ఉన్నాడు.20 ఏళ్ల మోసపోయింది చాలు, ఇక మోసపోలేమంటూ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు.ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వస్తూ , సొల్లు కబుర్లు చెబితే వారి సమస్యలు తీరుతాయా, ని ప్రభుత్వ చేతకానం వల్లే కనీసం త్రాగునీరు కూడా అంధక ప్రజలు కష్టపడుతున్నారు. నీ వ్యవహార శైలిని అసహ్యించుకుంటున్న , అనేకమంది నాయకులు మాతో టచ్ లో ఉన్నారు.

**టిడిపి నాయకుడు షేక్ మౌలాలి పాయింట్స్**

ఏమీ ఆశించకుండా పదేళ్లుగా వైసీపీ కోసం పనిచేశాను. గుడివాడలో మైనార్టీల అభ్యున్నతికి ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి చేశారు. అంజుమన్ కమిటీ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 20 లక్షలు మంజూరు చేశారు. స్థలం చూసుకుంటే కోటి రూపాయల నిధులతో షాదీఖానా నిర్మిస్తానని హామీ ఇచ్చారు.వైసిపి పార్టీ వ్యవహారాలన్నీ దుక్కిపాటి శశి భూషణ్ కనుసన్నల్లోనే జరుగుతాయి.పార్టీలో కొందరికే శశిభూషణ్ విలువ ఇస్తారు. పగలు రాత్రి పార్టీ కోసం కష్ట పడిన ఆయనకు అనవసరం, కొంతమందికి మాత్రమే పార్టీలో ప్రాధాన్యత ఇస్తారు.వైఎస్ఆర్ పార్టీ కోసం ఎంత కష్టపడ్డానో, రాము కోసం అంతకు మించి కష్టపడతాను.మంచి పనులు చేస్తు,గుడివాడ అభివృద్ధికి కష్టపడుతున్న రాముకు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలి.గుడివాడలో వెనిగండ్ల రాము ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రామాబాబు, టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం,షేక్ జానీ లింగం ప్రసాద్, గొర్జీ సత్యనారాయణ,సయ్యద్ జబిన్, షేక్ ముజాహిద్, కరీముల్లా, పట్టపు చిన్న తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి జూలకంటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జూలకంటి గౌతమ్ రెడ్డి

**ఎన్నికల ప్రచారాన్ని గ్రాండ్ సక్సెస్ చేసిన టీడీపీ, జనసేన శ్రేణులు**



జనసముద్రంన్యూస్, ఏప్రిల్13,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని పట్లవీడు పంచాయతీ లో గల యర్రబాలెం,శివలింగాపురం గ్రామాలలో జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి ఇంటింటికి జూలకంటి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి మండల జనసేన అధ్యక్షుడు గంధం మల్లయ్య , మాజీ సర్పంచ్ నాదెండ్ల బ్రహ్మయ్య రాయంకుల వెంకట్రావు, రాయంకుల శేషయ్య, రాయంకుల కృష్ణ, నలబోతుల రవి,నలబోతుల రామయ్య, రాయంకుల చిన్న వెంకట్రావు,రాయంకుల (గ్యాస్) కోటేశ్వరరావు, పట్లవీడు టీడీపీ నాయకులు బత్తుల అంకమ్మ రావు , గుండెబోయిన రాజా లింగారావు , బీరవల్లి రామిరెడ్డి, బీసి కొండలు , బోయిన పెద్ద లింగయ్య, బోయిన చిన్న లింగయ్య, ఎస్కే గఫూర్, ఉప్పలపాటి బ్రహ్మం మరియు పట్లవీడు గ్రామాల టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అదానీ గంగవరం పోర్టు కార్మికుల డిమాండ్లను పరిష్కారం చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు డిమాండ్**




జనసముద్రం న్యూస్,ఆర్టీసీ కాంప్లెక్స్,విశాఖపట్నం,ఏప్రిల్13,అదానీ గంగవరం పోర్టులో పనిచేస్తున్న నిర్వాసితులు, జిపిఎల్, జిపిఎస్ పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు, లోడిరగ్, అన్‌లోడిరగ్, ట్రాన్స్ పోర్టు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఆపరేటర్స్ కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం, ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని, గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు డిమాండ్ చేసారు.గత 5రోజులుగా అదానీ గంగవరం పోర్టు కార్మికులు చేస్తున్న పోరాటానికి సంఫ్ణీభావంగా సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద నిరసన చేపట్టింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు మాట్లాడుతూ అదానీ గంగవరం పోర్టు కార్మికులకు ఇతర పోర్టుల వలె కనీసవేతనం 36000 రూ.లు అమలు చేయాలని డిమాండ్ చేసారు. సుమారు మూడు వేలకు పైగా పనిచేస్తున్న గంగవరం పోర్టును షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ పరిధిలో గత తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చి కార్మికులకు వేతనాలు పెరగకుండా, కార్మికచట్టాలు అమలు కాకుండా ద్రోహం చేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం కూడా ఫ్యాక్టరీచట్టంలోకి తీసుకురాకుండా గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించి నేడు బిజెపి కలిసి అదానీకి గంగవరం పోర్టును కట్టబెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు. గతంలో 64 రోజులు పాటు సమ్మెచేస్తే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, యాజమాన్యం కలిసి కార్మికుల డిమాండ్లను పరిష్కారిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చి అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.అదానీ గంగవరం పోర్టులో ఎరువులు, బొగ్గు, రసాయిన విషపదార్ధాల మధ్య కార్మికులు పనిచేయడం వలన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులే కాకుండా గాజువాక, మల్కాపురం పరిసర ప్రాంతాల ప్రజలు కూడా పోర్టు కాలుష్యానికి బాధితులయ్యారన్నారు. పోర్టు కాలుష్యాన్ని తక్షణం అరికట్టి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేసారు.పోర్టులో పనిచేసిన క్రమంలో కార్మికులు చనిపోతే ఆందోళనలు చేస్తేగాని యాజమాన్యం నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. గత ఒప్పందం ప్రకారం మరణించిన కార్మికుని కుటుంబానికి 50లక్షలు నష్టపరిహారం, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.గంగవరం పోర్టు నిర్మాణం వలన నిర్వాసితులు తమ భూములు, వేట, ఉపాధిని కోల్పోయారని గుర్తుచేసారు. అటువంటి నిర్వాశితులకు నేడు న్యాయం చేయకుండా టిడిపి, వైసిపి, బిజెపి, జనసేన పార్టీలతో పాటు అదానీ యయాజమాన్యం కార్మికుల శ్రమను దోచుకొని లాభాలు సంపాదిస్తోందన్నారు. తక్షణమే నిర్వాసిత కార్మికులకు, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, నాయకులు పి.వెంకటరెడ్డి, జి.వి.ఎన్.చలపతి, జి.అప్పలరాజు, ఎం.సూరీడు, జి.వి.రమణ, అనపర్తి అప్పారావు, వి.నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నరు



## భద్రాచలం రామయ్య దర్శనానికి కాలినడక భక్తులకు బిస్కెట్లు వాటర్ ప్యాకెట్లు పంపిణీ

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏప్రిల్ 13 -2024 ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో బజరంగ్ దళ్ యూత్ అలాగే గ్రామస్తులు భద్రాచలం రామయ్య దర్శనానికి కాలినడకన వెళ్తున్నటువంటి భక్తులకు బిస్కెట్ ప్యాకెట్లు సప్లై చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాటియాకులగూడెం యూత్ సభ్యులు పాల్గొన్నారు

## గూల్యం శ్రీ శరణు గాదిలింగేశ్వర స్వామి దర్శించుకున్న కర్నూలు జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు :కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి చిత్ర సత్య నారాయణమ్మ, గడ్డం రామకృష్ణ దంపతులు శనివారం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన గూల్యం గాదలింగప్ప తాత దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూజారులు ఆమెకు ఘన స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు చేసి హారతి ఇవ్వడం జరిగింది. అనంతరం మీడియాతో చిత్రా సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని మంచి వర్షాలు కురిసి రైతులు ఆనందంగా ఉండాలని కొద్ది రోజులలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో మరల వైఎస్సార్సీపీ పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవాలని రాష్ట్ర%శీ% లో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తు మంచి పరిపాలన అందించే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం జరిగింది అలాగే కర్నూలు జిల్లాలో వైఎస్సార్సీపీ పార్టీ అభ్యర్థులు విజయ డంక మోగిస్తారని మరలా మా జగన్ ప్రభుత్వమే వస్తుందని వచ్చిన వెంటనే కర్నూలు పార్లమెంట్ లోని ఆలూరు నియోజకవర్గ జీవనాడి అయినటువంటి వేదవతి ప్రాజెక్ట్, నగరడోనే రిజర్వాయర్లు పూర్తి చేస్తామని ఆలూరు నియోజకవర్గంలో వలసలు వెళ్లకుండా ఉపాధి కల్పిస్తామని టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ, జింకల పార్కు ఏర్పాటు చేస్తామని తెలియజేయడం జరిగింది. అనంతరం గూల్యం, బొల్లూరు, కోగిల తోట, ఎల్లార్తి గ్రామాలలో పర్యటించి పలు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వైయస్సార్ గవర్నమెంట్ వస్తే మీ సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శివన్న, మాజీ ఎంపీపీ బసప్ప, కర్నూలు జిల్లా జడ్పిటిసి వైస్ చైర్మన్ బావ శేషప్ప,మద్దిలేటి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బజారప్ప, కుమార్ స్వామి, హులే బీడు వెంకటేష్, గోవిందు, ఎల్లప్ప, వీరేశ,వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కోకన్వీనర్ ఆలూరు లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి:బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఆదేశానుసారం బీబీనగర్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని గెలిపించాలని కోరడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలుగాని హామీలు ఇచ్చి విఫలమైందని.కావున ప్రజలంతా రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తేనే అమలు అవుతాయని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంటిపల్లి లక్ష్మి నారాయణ,దేవరకొండ శ్రీనివాస్,రాంపల్లి జంగయ్య,మిట్టు, పొట్ట సున్నం రాజు,పొట్ట వెంకటేష్, బోయిన కృష్ణ,రాంపల్లీ కుమార్, పొట్ట నరసింగరావు,బానుక నట్టేశ్, ఉర్పల్లి నాని, పెద్దిడి ప్రసాద్, కట్ట నరేష్, తుర్పటి నరసింహ,సద్దాం,రాము,తిక్క నరేష్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ హాస్టల్లు అధ్వానంగా ఉన్నాయి:బిజెపి ఎంపీ అభ్యర్థి బూర

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరిలో అస్వస్థకు గురైన విద్యార్థులను భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పరామర్శించి మాట్లాడారు.తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు హాస్టల్లు అధ్వానంగా ఉన్నాయని ఆయన అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.ప్రభుత్వ నిర్లక్ష్యమే ఘటనకు కారణమన్నారు.విద్యార్థులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించి ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల అమ్మవారికి ప్రత్యేక హారతి



జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 13 (పాపన్నపేట ) మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు శనివారం నాడు అమ్మవారిని ప్రత్యేకంగా ధూప దీప నైవేద్యాలతో అలంకరించారు అనంతరం కోరిన కోరికలు తీర్చేకొంగు బంగారమైన ఏడుపాయల వనదుర్గమ్మనుభక్తులకు దర్శనం కలిపించారు భక్తులు మంజీరా నది లో పుణ్య స్నానాలు ఆచరించి కోరిన కోర్కెలు తీర్చే ఏడుపాయల వన దుర్గమ్మకు భక్తులకు ఎలాంటిఇబ్బందులు తలేకుండా ఏడుపాయల సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు



## అకాల వర్షంతో అన్నదాత ఆగమాగం?
## చేతికొచ్చిన పంట నీలపాలాయే రైతన్నల బాధ?

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 13, (పాపన్నపేట ) పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి ఎండబెట్టిన వరి ధాన్యకుప్పలు అకాల వర్షంతో తడిసిపోయాయి ఆరుగాలం శ్రమించి కష్టపడి చేతికొచ్చిన పంట అకాల వర్షంతో దెబ్బతిన్నాయి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



## సాంఘిక సంక్షేమ గురుకుల
## పాఠశాలలో 14 మంది విద్యార్థులకు అస్వస్థత

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని 14 మంది విద్యార్థులు శనివారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.విద్యార్థులను పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.శుక్రవారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.హైదరాబాదులో చికిత్స పొందుతున్న ఓ విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల ఇలా జరిగిందని తల్లిదండ్రులు అంటున్నారు.



## మునగాల మండలంలో పోలీస్
## కామత్ నిర్వహించిన సిఐ డి .రామకృష్ణారెడ్డి

జనసముద్రం న్యూస్ మునగాల ఏప్రిల్ 13సూర్యాపేట జిల్లా మునగాల మండలం రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈరోజు మునగాల మండలం లో అత్యంత సమస్య ఆత్మక గ్రామాలైన మునగాల ఆకుపాముల తాడు బాయ్ గ్రామాలలో సెంట్రల్ ఫోర్స్ సిబ్బందితో కలిసి మునగాల సిఐ డి రామకృష్ణారెడ్డి మరియు బి అంజిరెడ్డి ఎస్ఐ మునగాల ( ఫ్లాగ్ మార్చ్ )కవాతు నిర్వహించడం జరిగింది.

# డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు

**2వ రోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ మరియు ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏప్రిల్ 13 జనసముద్రం న్యూస్చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా శేరిలింగంపల్లి అబజర్వర్ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ,ఎం.బి.సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్,హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్,ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి మరియు వారి తనయుడు ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని గంగారాం గ్రామం,సుబాష్ నగర్ మరియు ఇంజనీర్స్ ఎనక్లేవ్ నందు డివిజన్ నాయకులు,అధ్యక్షులు,యువకులు,మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రజలను కోరారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో



అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

# తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సైబరాబాద్ పోలీసులు

**ఆడుకుంటూ ఇంటి వద్ద నుంచి తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలోనే తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది**

శేరిలింగంపల్లి మాదాపూర్ ఏప్రిల్ 13 జనసముద్రం న్యూస్మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో మూడున్నర ఏండ్ల వయస్సు ఉన్న ఒక బాబు, పేరు జె.హరిశ్వ మహేష్,. కొండాపూర్, ఇంటి నుండి తప్పిపోయాడు. సదరు బాబు కొండాపూర్ లో ఉన్న వైట్ ఫీల్డ్ రోడ్డులో అయోమయంగా తిరుగుతుండగా, అదే సమయము లో అటుగా వెళుతున్న బాటసారి రాజశేఖర్ బాలుడిని గమనించి వివరాలు అడగగా తాను తప్పిపోయానని వివరాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. రోదిస్తున్న ఆ బాలుడిని మాదాపూర్ డిసిపి ఆఫీసుకు తీసుకు వెళ్లి అప్పగించారు.మాదాపూర్ డిసిపి జి.వినీత్ మరియు ఐపీఎస్ సూచనల మేరకు మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేష్ మరియు సిబ్బంది తప్పిపోయిన బాలుడి తల్లితండ్రుల వివరాలు



సేకరించి, గంట వ్యవధిలో బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగినది. ఈ సందర్భంగా మాదాపూర్ డిసిపి వెంటనే స్పందించి బాలుడిని పోలీసుల దగ్గరకు చేర్చిన రాజశేఖర్ ని అభినందించారు.

# రాక్షస పాలన వద్దు - రామునే కావాలి - టిడిపిలోకి క్యూ కడుతున్న వైసిపి నేతలు





జనసముద్ర%శీ% న్యూస్ గుడివాడ ప్రతినిధి ఏప్రిల్.13.బీటలు వారుతున్న వైసిపి కోటలు – మొన్న జొన్నపాడు –నిన్న శేరీకల్వపూడి–నేడు వడ్లమన్నాడు టిడిపిలో భారీగా చేరికలువైసీపీకి బాయ్ బాయ్ చెబుతూ – రాముకు జై కొడుతున్న నేతలువైసిపి వైస్ సర్పంచ్ సహా వెనిగండ్ల రాము సమక్షంలో 100 కుటుంబాలు వైసీపీ నేతలు టిడిపిలో చేరిక.ఎండిపోతున్న వైసిపి చెరువు ఒక్కరొక్కరుగా టిడిపిలోకి చేరికలు – గ్రామాల్లో ఖాళీ అవుతున్న వైసిపివడ్లమన్నాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరితో కలిసి, వైసీపీ నేతలకు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాము. తొలుత నిర్వహించిన గ్రామ పర్యటనలో పూల వర్షం కురిపిస్తూ – రాముకు అపూర్వ స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు, ప్రజానీకంవడ్లమన్నాడు పెట్రోల్ బంకు వద్ద జరిగిన సమావేశంలో వందలాదిగా పాల్గొన్న పార్టీ శ్రేణులు.పోలింగ్ లో ప్రజలు నొక్కే బటన్ లకు – కొడాలి నాని,జగన్ ఇంటికి వెళ్లడం ఖాయంలివెనిగండ్ల రాము పాయింట్స్పోలింగ్ లోపు గుడివాడ నియోజకవర్గంలో వైసిపి ఖాళీ అవ్వబోతుంది.జూన్ 4 తర్వాత గుట్కా నాని శాశ్వతంగా ఇంట్లోనే కూర్చుంటాడు.ప్రస్తుతం చూపించేది ట్రైలర్ మాత్రమే,అసలు సినిమాను తట్టుకోలేడు – అహంకారానికి ప్రజల మద్దతుతో గుణపాఠం చెబుతాను.త్రాగునీరు,సాగునీరు అందించలేని పనికిమాలిన ఎమ్మెల్యేను మనమెందుకు సహించాలి. గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి ముచ్చకైన కనబడటం లేదు.జగన్ దుర్మార్గం ప్రజలకు అర్థమైంది, వాలంటీర్లు కూడా అర్థం చేసుకోండి ప్రజల పక్షాన నిలవండికులాల మధ్య చిచ్చు పెడుతూ, ఓట్ల కోసం శవరాజకీయాలు చేసే నీచ సంస్కృతిని నీ వెంట తిరిగే వాళ్ళే అసహ్యించుకుంటున్నారు. ప్రజలకు మంచి చేసేందుకు, నేతలతోపాటు ప్రజాప్రతినిధులు కూడా రావడం శుభ పరిణామం. గుడివాడ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పార్టీలో చేరిన వారందరికీ తప్పకుండా తగిన గుర్తింపు ఇస్తాను.ఏడాదిలో మూడు రోజులు దృష్టి పెడితే ప్రజల త్రాగునీటి, సాగునీటి సమస్యలు పరిష్కరించవచ్చు– ఆ తీరిక ఎమ్మెల్యేకు లేదు. వరదలకు పంటలు మునిగి రైతుల నష్టపోతే, తాపీగా వచ్చి ఫోటోలకు ఫోజులిస్తూ ఒక్క ఎకరా కూడా మునాగలేదంటూ ఇదే గ్రామంలో రైతులను అవమానిచ్చాడు.అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇదే విధంగా ప్రజలతో కలిసే ప్రయాణిస్తాను.ఆదాయాన్ని పెంచి ప్రజల మంచి కోసం ఖర్చుపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు .జగన్ %డ% కో చేసిన విధ్వంసం, అప్పులకు రాష్ట్రం వెంటిలేటర్పై ఉంది,కొన ఊపిరిపై ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు నాయకత్వం ఆక్సిజన్లా బతికిస్తుంది.గుడ్లవల్లేరు ముండల వైసిపి నాయకులు గరికపాటి గోపాల్ స్వామి, వైస్ సర్పంచ్,గరికపాటి రాంబాబు,గరికపాటి బ్రదర్స్,గంధం శేషాద్రి,శ్రీనివాసరావు,మండం శ్యాంబాబు,నండూరి వీర రాఘవులు,మాదాసు తాతబ్బాయి,రేపల్లి పాపారావు,మట్ట ఆంజనేయులు,గుడిసెల రాజబాబు,బొప్పన బాబురావు,తోటా రవిచంద్ర ప్రసాద్,కొనతం ఆంజనేయులు, తదితర నేతలు రాము సమక్షంలో టిడిపిలో చేరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, నియోజకవర్గ టిడిపి నాయకులుతూము పద్మజ,కన్నె భాస్కరరావు,జంగం మోహన్ రావు,మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, ఈడే కృష్ణ,కాగిత నరేంద్ర,మన్యం నరసింహారావు,హాసన్ అహ్మద్, జనసేన నాయకులు,పేర్ని జగన్,తోట చిన్నారి,వడ్లమన్నాడు గ్రామ టిడిపి నాయకులు బెల్లంకొండ ఏడుకొండలు,పేర్ని రమేష్,పామర్తి సత్తిబాబు,కొనతం పెద్దిరాజు,తోట వీరన్న,మండ మురళి నాంచారయ్య,బొప్పన సుబ్రహ్మణ్యం,నత్త ప్రసాద్,బెల్లంకొండ లక్ష్మణ్తోట హనుమ,గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిరిగిరిపాడు లో జరిగిన వెల్దుర్తి మండలం నాయకుల, కార్యకర్తల సమావేశం

**జనం కేరింతలతో సభా ప్రాంగణం మారుమ్రోగింది, క్యాడర్ లో నూతన ఉత్సాహం నిండింది. సమావేశం గ్రాండ్ సక్సెస్ అయ్యింది.**

జనసముద్రంన్యూస్, ఏప్రిల్13, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో వెల్దుర్తి మండల నాయకులు కార్యకర్తలు సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కూటమి ఎంపీ అభ్యర్థి లావు కృష్ణ దేవరాయలు మరియు మాచర్ల నియోజకవర్గ ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం గడ్డ కొత్త నాయకుడితో సుపరిపాలన కోరుకుంటుందన్నారు. ఈసారి నియోజకవర్గ గడ్డ పై ఎగిరేది టీడీపీ జెండాయేనని, అధికారంలోకి వచ్చేది టీడీపీ యేనని అన్నారు. తెదేపాను గెలిపించుకుని అభివృద్ధి, సంక్షేమాన్ని సంపూర్ణంగా అందించుకుందాం అని పిలుపునిచ్చారు. పల్నాడు జలనాడి వరికె పూడిశెల ప్రాజెక్టును సాకారం చేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఇప్పటికే జల జీవన్ మిషన్ కింద మంజూరయిన నిధులతో కులాయి ఏర్పాటు ద్వారా ప్రతి ఇంటికీ నీటిని అందిస్తాం అన్నారు. నీటి సమస్యను పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తెచ్చి రైతన్న కష్టాలు తీరుస్తాం అన్నారు. ఇప్పటికె మాచర్ల నియోజకవర్గంలో జాతీయ రహదారులు నిర్మిస్తున్నాం, కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసుకున్నాం అని అన్నారు. ఈ సారి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి ని సాధిస్తాం అని చెప్పారు.ప్రజలు ఆలోచించుకొని ఓటు వెయ్యాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల



తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు , మాచర్ల మండల టిడిపి అధ్యక్షులు నేరేటి వీరస్వామి యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు కుర్రి పున్నారెడ్డి, సామినేని నర్సయ్య,వెల్దుర్తి మండల జనసేన అధ్యక్షుడు గంధం మల్లయ్య , బండారు కృష్ణవేణి , యం.ధారు నాయక్ మరియు టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీల అభివృద్ధి సంక్షేమం కోసమే... జూలకంటి బ్రహ్మారెడ్డి




జనసముద్రంన్యూస్, ఏప్రిల్13, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల .ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీల సంక్షేమం అభివృద్ధి కోసమే ఖర్చు చేస్తామని మాచర్ల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పలనాటి బ్రహ్మనాయుడు విజయం వెనుక కన్నమదాసు ఎలాగో నా యొక్క విజయం వెనక ఎస్సీలు ఉన్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం మాదిరిగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం చేసే ప్రసక్తే లేదన్నారు. అవకాశాన్ని బట్టి మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ ని గాని , మున్సిపాలిటీ చైర్మన్ చేస్తామని, వారికి మంచి సలహా ఇవ్వటం తప్పనించి వారి విధుల్లో గాని అధికారంలో గాని జోక్యం చేసుకోకుండా వారి గౌరవాన్ని కాపాడుతామన్నారు .ఎస్సీల అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించింది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. టిడిపి హయాంలో ఎస్సీల సంక్షేమం అభివృద్ధి కోసం 26 పథకాలు ప్రవేశపెడితే వైసీపీ ప్రభుత్వం ఆ పథకాలను పూర్తిగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన అనేకమందిని వైసీపీ ప్రభుత్వం పట్టణ పెట్టుకుందని అన్నారు . కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్ ను అవమానించి అక్రమ కేసులు బనాయించి ఆయన మృతికి కారణమైందని అన్నారు. ఎస్సీలకు మాచర్ల నియోజకవర్గంలో పదవులు అయితే ఇచ్చారు కానీ అధికారం మాత్రం వాళ్ల మధ్య అంటిపెట్టుకొని ఉన్నారని విమర్శించారు.టిడిపి అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేపడతాం : ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలుఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపడతామని ఎన్డీయే కూటమి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని నరిసెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశానికి ఎంపీ కృష్ణదేవరాయలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. త్వరితగతిన కుల గణన చేసి ఎస్సీ వర్గీకరణ అమలులోకి తెస్తామన్నారు. ఇదే సందర్భంలో ఎస్సీ వర్గీకరణలో మాలలు మాదిగలకు ఇబ్బందులు లేకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ పై మొట్టమొదటిసారిగా మాట్లాడింది తెలుగుదేశం పార్టీ అని ఆయన చెప్పారు. నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ప్రతి మండలంలో ఎస్సీ మాదిగ, ఎస్సీ మాలలకు ప్రత్యేక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు తన సొంత నిధులు కేటాయిస్తానని హామీ





ఇచ్చారు. అలాగే ఎస్సీలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగేందుకు ప్రతి మండల కేంద్రంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎస్సీలు ముఖ్యంగా కోరుకుంటుంది అధికారం నిధులు గౌరవం. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేస్తామని, గౌరవంతో కూడిన అధికారాన్ని అందిస్తామన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి,యం.ధారు నాయక్, కొమెర దుర్గారావు, యాగంటి మల్లికార్జునరావు, ఎనుముల కేశవరెడ్డి ,గుమ్మడి నాసరయ్య, ఓర్సు క్రాంతి కుమార్ ,మేకల దాసు ,సాతులూరి కుమార్, మామిడి రవి ,పేరువాళ్ళ పుల్లారావు, మాచర్ల వాసు, బొల్లెద్దుల ప్రకాష్, లెనిన్ బాబు, బొల్లెద్దుల బాబు ,మాచర్ల బాబు, కొమ్ము సంతోష్ కుమార్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# “ఉద్యోగుల రిటైర్మెంట్” పై క్లారిటీ ఇచ్చిన ప్రభుత్వం

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 13 ఏప్రిల్“ఉద్యోగులు” అధైర్యం డవద్దు.మా “సర్కారు” మీకు అండగా ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల రిటైర్మెంట్ వయోపరిమితిని 61 ఏళ్లు లేదా 33 సంవత్సరాల “సర్వీస్” ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకో బోతుందంటూ వస్తున్న కథనాలను, ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చింది.వివిధ వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ఉద్యోగుల “పదవీ విరమణ” కు సంబంధించి జరుగుతున్న ప్రచారంలో వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదని విస్పష్టంగా ప్రకటించింది. పదవీ విరమణ అంశంపై ప్రభుత్వ స్థాయిలో ఏ విధమైన ప్రతిపాదన గాని, ఫైల్ నిర్వహణ గాని జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉద్యోగులు అధైర్యపడవద్దు అండగా ఉంటామని సర్కారు పేర్కొంది.ఈ విధమైన వార్త కథనాలను ఉద్యోగులు, ఉపాధ్యాయులు విశ్వసించవద్దని ప్రభుత్వం పేర్కొంది.రాష్ట్రంలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం దృష్టి సారించింది. అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచిన అనంతరం ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశం కావాలని నిర్ణయించినప్పటికీ అనివార్య కారణాలతో ఈ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఉదారత



చూపేందుకు వీలు లేకుండా “ఎన్నికల కోడ్” అడ్డు వచ్చింది.“ఎన్నికల కోడ్” అనంతరం త్వరలో ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలకు చరమగీతం పాడే దిశగా ప్రభుత్వం అడుగు వేస్తుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఉద్యోగులకు సంబంధించిన “మధ్యంతర భృతి” (ఐ.ఆర్), డి.ఎ. , పి.ఆర్.సి. పై కసరత్తు ప్రారంభిస్తున్నామని అదేవిధంగా జూన్ రెండో వారంలో ఉద్యోగులతో ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఎన్నికల అనంతరం కీలక శాఖలో బదిలీలు, పదోన్నతులకు పారదర్శక విధానం అమలు చేస్తామని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

# ఓటు హక్కు వినియోగంపై వినూత్న కార్యక్రమం.. సంకల్ప పత్రాలతో విద్యార్థులకు అవగాహన

## ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం. పారదర్శక పాలన కావాలన్నా.. మంచి నాయకులు పరిపాలించాలన్నా ఓటుతోనే సాధ్యం అలాంటి బృహత్తర బాధ్యతను గుర్తుచేస్తూ



ఓటు హక్కు వినియోగంపై సంకల్ప పత్రాల పేరుతో పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో అవగాహన చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటి ఎన్నికలైనా ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది.ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ఒక ఆయుధం. పారదర్శక పాలన కావాలన్నా.. మంచి నాయకులు పరిపాలించాలన్నా ఓటుతోనే సాధ్యం. అలాంటి బృహత్తర బాధ్యతను గుర్తుచేస్తూ.. ఓటు హక్కు వినియోగంపై సంకల్ప పత్రాల పేరుతో పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో అవగాహన చేపట్టారు. ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటి ఎన్నికలైనా ఓటు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. పార్లమెంట్ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో ఎన్నికల సంఘం ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచే దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ర్యాలీలు, అవగాహన సదస్సులు వంటి అవగాహన కార్యక్రమాలను ఎన్నికల కమిషన్ చేపడుతోంది. అయితే యాదాద్రి జిల్లాలో ఓటు హక్కు వినియోగంపై ఎన్నికల కమిషన్ పాఠశాల విద్యార్థులను

# తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందా..? పవన్ పొలిటికల్ ప్లాన్ ఏంటి?



తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. దీనికి కారణం తెలంగాణ లోక్ సభ ఎన్నికలకు సంబంధించి జనసేనాని పవన్ కళ్యాణ్ సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఎన్నికల బరిలో దిగుతున్నాయి. పొత్తులో భాగంగా జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోంది. అయితే జనసేన టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి వైసీపీలోకి క్యూ కట్టారు. జనసేన నేతలకు టికెట్లు ఇవ్వలేదనే బాధ కంటే కూడా.. పక్క పార్టీల నుంచి పిలిచి మరి టికెట్ ఇవ్వడంపై మండిపడుతున్నారు.తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. దీనికి కారణం తెలంగాణ లోక్ సభ ఎన్నికలకు సంబంధించి జనసేనాని పవన్ కళ్యాణ్ సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిగా ఎన్నికల బరిలో దిగుతున్నాయి. పొత్తులో భాగంగా జనసేన పార్టీ 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోంది. అయితే జనసేన టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి వైసీపీలోకి క్యూ కట్టారు. జనసేన నేతలకు టికెట్లు ఇవ్వలేదనే బాధ కంటే కూడా.. పక్క పార్టీల నుంచి పిలిచి మరి టికెట్ ఇవ్వడంపై మండిపడుతున్నారు. ఇప్పటికే పోతిన మహేష్, మనుక్రాంత్ రెడ్డి, పితాని బాలకృష్ణ, పాముల రాజేశ్వరి సహా పలువురు నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పారు. మరికొందరు అదే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. వరుసగా నేతలు పార్టీని వీడుతుండడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అలర్టయ్యారు. మొన్నటి వరకు అసంతృప్తులపై కన్నెత్తి కూడా చూడని పవన్ కళ్యాణ్ ఇప్పుడు వారిని బుజ్జగించే

# వడ్డీ వ్యాపారుల ఇండ్లపై పోలీసుల దాడులు

## 25 లక్షల నగదుస్వాధీనం

## 60 లక్షల పైచిలుకు వడ్డీ పత్రాల సీజ్

## ఇద్దరిపై కేసు నమోదు ఎస్సై తిరుపతి వెల్లడి



జనసముద్రం న్యూస్, కోహెడ, ఏప్రిల్13(: కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో నీ ముగ్గురు వడ్డీ వ్యాపారుల ఇండ్లలో శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, మనీలాండరింగ్ కు పాల్పడుతున్నారన్న వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కమిషనర్ డా. అనురాధ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కోహెడలో అనుమతి లేకుండా చిట్టీలు నడుపుతూ వడ్డీ వ్యాపారాలు చేస్తున్న వారిపై కచ్చితమైన సమాచారముతో స్థానిక ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. తొలుత వేముల శ్రీనివాస్ (మాతా శీను) ఇంట్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. 25 లక్షల నగదు తో పాటు సుమారు 60 లక్షల రూపాయల విలువ చేసే వడ్డీ వ్యాపారానికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి వివరించారు. అలాగే గ్రామంలోని మరో ఇద్దరు వడ్డీ వ్యాపారుల ఇళ్లల్లో సోదాల నిర్వహించగా ఒకరి వద్ద లక్షా డెబ్బై వేల రూపాయల విలువ చేసే వడ్డీ పత్రాలు లభించాయని ఇద్దరిపై కేసు నమోదు చేసి వడ్డీ పత్రాలను సీజ్ చేసినట్లు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కేసు కు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.



# రవిని పరామర్శించిన సిపిఐ నాయకులు

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 13: మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బొట్టు రవి ఇటీవల ప్రమాదానికి గురై ఖమ్మం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం రవిని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు పరామర్శించి, ఆరోగ్య వివరాల అడిగి తెలుసుకున్నారు. రవిని పరామర్శించిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, యంగల గిరి, సాగర్ తదితరులున్నారు.



# ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన:ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యి ఏరియా హాస్పిటల్ లో ఉన్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను ఆదేశించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అదేవిదంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కావోద్దని హాస్టల్ సిబ్బందిని, ఉపాధ్యాయులని ఆదేశించారు.ఎమ్మెల్యేతో పాటు భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పలు గ్రామాల ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేస్తున్న అభివృద్ధి పనులకు బంగారు తండా సోనాపూర్ తండాలి గ్రామ పంచాయతీలకు చెందిన 50 మంది పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఉట్నూర్ లో వెడ్మ బొజ్జు పటేల్ ఆదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. వీరికి వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యే అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బంగారు తండా మాజీ సర్పంచ్.లాకవత్ హాసాలి బాయి , తిరుపతి. బోడ నిమ్మ నాయక్. లాకవత్ బిల్య నాయక్. బోడా జయరామ్. లాకవత్ రవి. సకృ.రెడ్డి. శంకర్.విజేందర్.రవి. బాలాజీ. రవీందర్. కేసేయ. రాజేష్. బాబులల్. కొమ్రు. బన్సిలల్. లాకవత్ శంకర్. లాకవత్ రాందన్. క్రిష్ణ.హెంలా.ప్రకాష్.సాయికుమార్. బుక్య హిరు. లాకవత్ సంతోష్. బోడ రాజేందర్. లాకావత్ సదసింగ్. గంగసింగ్. కవిందర్. రాథోడ్ తవు. బోడ సక్రు. పరుశురాం. గుంన తరావో. నరేందర్. బుక్యా చందు. లాకవత్ మూన్ సింగ్. బానవత్ ఆనంద్ రావు. భూక్యా కిషన్. బోడ శంకర్. టిక్న. రాథోడ్ ప్రేమ్సింగ్. నునవత్ రవీందర్. నేతవత్ బాబులాల్. బోడ రాంధన్ పార్టీ లో చేరారు ఈ కార్యక్రమంలో జన్నారం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బోడ రవి నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జరుపుల ధర్మ నాయక్ పాల్గొన్నారు.



# యాదాద్రి జిల్లాలో రెచ్చిపోతున్న చైన్స్ స్నాచర్స్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.13,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో చైన్ స్నాచర్లు రోజురోజుకు రెచ్చిపోతున్నారురోజు తప్పించి రోజు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్నారు.శుక్రవారం అర్ధరాత్రి భువనగిరి మండలం వీరవెల్లిలో,ఆత్మకూరు మండల కేంద్రంలో గుర్తు తెలియని దుండగులు మహిళ మెడలో నుండి పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఈ దొంగతనాలతో ప్రజలు భయపడిపోతున్నారు.